# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 248 | హైదరాబాద్ | ఆదివారం | 22- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


# మళ్లీ జీఎస్టీ బాదుడు..

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించె యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం



# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

## పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన

- అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్
- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- అర్హులైన భూమి ఉన్న వారికే రైతు భరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- గతంలోలాగా రాళ్లు రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం
- బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్‌రెడ్డి



## ఇకపై బెనిఫిట్ షోలకు నో పర్మిషన్

- పుష్ప-2 ఘటన ఎంతో కలిచివేసింది
- హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

2లో

# రైతు బంధు ఇస్తే.. అసలు చర్చ ఎందుకు..?

- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది
- వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో మిగతా 2లో..

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
- థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది
- ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం
- మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ

2లో



# కువైట్ ఓ మినీ ఇండియా

## ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ



**కువైట్,ప్రజాక్షేత్రం:**

పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం మిగతా 2లో..

# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుం డా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పి స్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీ లో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉంద న్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూ మినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీ య రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.'రైతు సమాజాన్ని ఆదుకునేందుకు మా ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ధి చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ధి చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.'జమీందార్లు, భూస్వాములకు రైతు బంధు ఇవ్వాలా..? మీరు ఇచ్చారు కాబట్టి.. మమ్మల్నీ రాళ్లు, గుట్టలకు రైతు బంధు ఇవ్వాలంటున్నారు. భారాసను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే మేం కూడా ప్రతిపక్షంలోనే ఉండేవాళ్లం. 2023లో అధికారం.. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదు. నిజమైన లబ్ధిదారులెవరికీ అన్యాయం జరగకూడదు' అని సీఎం అన్నారు.'రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్ధాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు' అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం. కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు.

# రైతు బంధు ఇస్తే.. అసలు చర్చ ఎందుకు..?

మొదటిపేజీ తరువాయి

జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారని, మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు..? రైతుబంధుకు కోతలు పెట్టం అనుకుంటే ఎందుకీ చర్చ. కంది, పత్తి 8 నెలల పంట. పామాయిల్ పంటను విపరీతంగా ప్రోత్సహించామన్నారు. పామాయిల్ పంటకు, మామిడి తోటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇవ్వరా..? రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మూడు పంటలు సాగు చేసే వారు ఉన్నారన్నారు. మరి మూడు పంటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇదే శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మా ప్రభుత్వాన్ని నిలదీశారు. కాబట్టి మూడో పంటకు రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? అనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కువైట్ ఓ మినీ ఇండియా

మొదటిపేజీ తరువాయి

చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్‌డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలనిGOM సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జీఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55th GST Council Meeting Decesions: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ (Nirmala Sitharaman) అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. AAC బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం (Fortified rice) పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా GST కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ & లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం GST చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం GSTని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశ పెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తుల పైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500-10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదనపై , గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న GST శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500-10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదన చేశారు.కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జీఎస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జీవోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల కోసం మంత్రుల బృందం ను నియమించింది. కాగా సమావేశానికి ఏపీ ఆరి?క మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్ ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఏపీలో రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఏపీ సీయం చంద్రబాబు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమ లోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఏపీలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఈఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90:10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి.గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్ టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులివ్వాలి" అని పయ్యావుల కేశవ్ ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు. చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకుని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌గారిని వెళ్లమని చెప్పారు. అదీ కాదన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. కానీ, నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం"నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది. అంతేగానీ, నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపాలు లేవు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన చిక్కులు ఉన్నందున మీ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానం చెబుతా' అని అల్లు అర్జున్ అన్నారు. 'దయచేసి అర్థం చేసుకోండి. న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతోనే మీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అల్లు అర్జున్ వెళ్లిపోయారు. తాను చేసిన పాన్ ఇండియా మూవీని థియేటర్‌లో చూసుకుందామనే వెళ్లాడు. థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత మా ఇంట్లో పార్కులో ఓ మూలన కూర్చొని అదే ఆలోచనలో ఉన్నాడు. పలువురు సక్సెస్ సెలబ్రేషన్ చేస్తామని చెబుతున్నా, ఎక్కడికీ వెళ్లడం లేదు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని బాధపడుతున్నాడు. 22 సంవత్సరాలు కష్టపడి ఈ పేరు సంపాదించుకున్నదంతా ఒక రాత్రి, ఒక సినిమా, ఒక ప్రెస్‌మీట్‌లో రాలేదు. మూడు తరాలుగా మా కుటుంబం గురించి తెలుసు అన్నారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హాట్ హాట్‌గా చర్చలు నడిచాయి.

# ఇకపై బెనిఫిట్ షోలకు నో పర్మిషన్

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖలు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు.

తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖదక్షిణం,డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

విశాఖ రైల్వే స్టేషన్ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కోరారు.శనివారం రైల్వే స్టేషన్ లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. అలాగే పలు అభివృద్ధి పనుల కోసం చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూప్రపంచ నగరాలలో అతి వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న 100 నగరాలలో ఒకటైన విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం అలాగే రైల్వే శాఖ విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ స్టేషన్ అభివృద్ధి కోసం రూ.456 కోట్లు కేటాయించగా ఇప్పటికే రూ. 292 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి అయ్యావని చెప్పారు.ఈ స్టేషన్ కు 258 రైళ్లు వస్తున్నాయని అన్నారు. పండగ రద్దీ దృష్ట్యా సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. లగేజ్ స్కానర్ మెయింటినెన్స్ లో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్కలేటర్ మెయింటినెన్స్, టికెట్ చెకింగ్ ప్రోటో కాల్, పబ్లిక్ టాయిలెట్ మెయింటెనెన్స్ అదేవిధంగా మొబైల్ టాయిలెట్ విషయాలలో ప్రయాణికులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. అలాగే వందే భారత్ ట్రైన్ లో ఫుడ్ క్వాలిటీ విషయంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే స్టేషన్లో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా కొత్తగా మరి కొన్ని వెయిటింగ్ హాల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డైరెక్టర్ కె.వెంకటరాజు, ఏడీఈఈ డిసి జెంగ్, ఏఓఈయూ యూకే సింగ్, ఏసీఎం/డబ్ల్యు ఏ టి సంతోష్ కుమార్,ఏడిఎంఈ ఆడమ్స్,పి.ఎస్.కెవి సురేష్, పి.అప్పలకొండ,టి.శ్రీను, డేనియల్ జోసెఫ్,కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ముదునూరి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**ప్రత్తిపాడు,డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ధర్మవరంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .భారీ కేక్ కట్ చేసి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పేదవారికి వస్త్రాలు పంపిణీ చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేశారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి పేద ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన చేశారని, ప్రతి మారుమూల గ్రామంలో ఆయన పాలనలో నిర్మితమైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్ లు దర్శనం ఇస్తున్నాయని అన్నారు .కూటమి ప్రభుత్వం పరిపాలన చూశాక జగన్ విలువ ప్రతి పేదవానికి తెలుస్తుందని అన్నారు.మరలా జగన్మోహన్ రెడ్డి సీఎంగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని ముదునూరి అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు ఎంపిటిసిలు,జువ్వల బాబు,నానిపల్లి చంటి కోలా తాతబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, వార్డ్ నెంబర్ లు కుప్పిన శ్రీను,గొనగాల గోపి,గదుల శివ,తూపాటి బాబ్జి,గుమ్మిడి రామకృష్ణ, జువ్వల ముసలయ్య, యాళ్ల యేసు, ముడద యేసు,మాగాపు శివ,నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## 46వార్డులో వై.యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..



**విశాఖపట్నం,డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి "పుట్టినరోజు" శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు కైలాసపురం జంక్షన్ వద్ద డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, 46వార్డు నాయకులు కె.చిన్నా, యన్.క్రిష్ణ, యస్. రామా రావు, కె.రామారావు, కె.లావణ్య, జి.అప్పారావు, యన్.ఈశ్వరావు, అప్పల రెడ్డి, విజయలక్ష్మి, కె.శ్రీను, నారాయణరెడ్డి, బోట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

- ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఉండదన్న సీఎం
- మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదన్న రేవంత్
- అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి
- బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారని ఆగ్రహం



**హైదరబాద్,డిసెంబర్21(ప్రజాక్షేత్రం):**

సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు. మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.

## సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్‌గా ఇళ్ల అప్పారావు ఏకగ్రీవ ఎన్నిక

**ప్రత్తిపాడు,డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు మండలంలో ప్రధాన జలాశయమైన సుబ్బారెడ్డి సాగర్ కి ఛైర్మన్ గా ఇళ్ల అప్పారావు,వైస్ చైర్మన్ గా బొల్లు సోమన్న దొర ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటి నుండి కూటమి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి కె.శ్రీకాంత్ కి నామినేషన్ పత్రాలు అందచేశారు.చైర్మన్,వైస్ చైర్మన్లకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికల అధికారులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు పలువురు కూటమి నాయకులు,రైతులు ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్లని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇళ్ల అప్పారావు మాట్లాడుతూ నా చిన్ననాటి నుండి రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తినని,సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు రైతులందరికి చివరి ఎకరాకు సాగు నీరు అందించేలా ఎమ్మెల్యే సత్యప్రభ సహకారంతో చర్యలు చేపడతానని అన్నారు.ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో నాయకులు అమరాది వెంకట్రావు,కొమ్ముల కన్నబాబు,వెన్నా శివ,గొంతిన సురేష్,యాళ్ల జగదీష్,మంతెన వెంకటరమణ, లొండ లోవరాజు,యర్రాబత్తుల గోవిందునాయుడు,సుంకర సోమరాజు,జువ్విన తిరుపతిరావు,సూర్నీడి సురేష్, వెలుగుల నాని,బస్వా ప్రసాద్, మైరాల కనకారావు తదితర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి

- కోళ్ళ శివ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి




**జాహీరాబాద్ డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**

అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జహీరాబాద్ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం కు ముఖ్య అతిథి గా విచ్చేసిన కోళ్ళ శివ మాదిగ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ.... మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మాదిగలకు అదనంగా రెండు మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అట్లాగే ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఈ నిర్లక్ష్యాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తా ఉన్నాం. వర్గీకరణ చేయకపోవడం వలన మాదిగ మాదిగ ఉపకులాలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నాయని ఈ విషయం ప్రభుత్వానికి తెలిసిన నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడాన్ని ఆక్షేపిస్తున్నాం వర్గీకరణ వ్యతిరేకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అండదండలు అందిస్తూ వర్గీకరణ జరగకుండా కాలయాపన చేయడానికి పూనుకోవడాన్ని మానుకోవాలని హెచ్చరిస్తున్నాం వచ్చే సంవత్సరం జనవరి 27 లోపు ఎస్సీ వర్గీకరణ మీద ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకోకపోతే 1000 గొంతులు లక్ష డప్పులతో ట్యాంకుబండు మీద మాదిగల కవార్డు నిర్వహిస్తామని అంతలోపు వర్గీకరణ అమలు చేస్తే ఆ డబ్బులు ప్రభుత్వానికి కృతజ్ఞతతో ఉంటాయని వర్గీకరణ అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అట్లాగే వర్గీకరణ వ్యతిరేకులకు అది చావు డబ్బుగా మారుతుందని హెచ్చరిస్తున్నాంఇట్టి కార్యక్రమంలో....బుచ్చేంద్ర జిల్లా అధ్యక్షులు, పెద్ద గీత మాదిగ రాష్ట్ర మహిళా నాయకురాలు, కవిత మాదిగ మహిళా అధ్యక్షులు, పల్లవి మహాజన జిల్లా అధ్యక్షులు మహాజన సోషలిస్ట్ పార్టీ, ఉల్లాస్, రవికుమార్, మహేష్, మైకల్, జైరాజ్, బబ్లు, మనోజ్, చింటు, సంజీవ్, సుదీష్, సుకుమార్, స్వరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ డెల్ స్కూల్ వరుస బస్సు ప్రమాదాలపై చేవెళ్ల ఆర్డిఓకి, ఎంఈఓకి ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ

- స్కూల్ గుర్తింపు రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్



**చేవెళ్ల డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్‌కు చెందిన బస్సు శుక్రవారం చనువల్లి గ్రామంలో ప్రమాదానికి గురైంది సిల్వర్ డెల్ స్కూల్ వరుస బస్సు ప్రమాదాలపై చేవెళ్ల ఆర్డిఓ మేడంకి, చేవెళ్ల ఎంఈఓకి ఫిర్యాదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ముఖ్యంగా పాఠశాలలో శిక్షణ పొందిన డ్రైవర్లు లేకపోవడం వారిలో కొంత మంది లైసెన్సులు లేకపోవడం వల్లనే వరుస ప్రమాదాలు జరుగుతున్నా యని ఎస్ఎఫ్ఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే సంబంధిత అధికారులు స్కూల్ విజిట్ చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకపోయినప్పటికీ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో వేల రూపాయల ఫీజులు దండుకుంటూ విద్యార్థుల సంక్షేమంపై దృష్టి లేకపోవడం సరైంది కాదన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- రెవిన్యూ సద్దస్సులో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సనపల వరప్రసాద్



**విశాఖపట్నం,డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,విశాఖ పార్లమెంటరి అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డులో సత్యానగర్ లో జరిగిన రెవిన్యూ సద్దస్సులో వరప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 49,50వ వార్డులో ఉన్న సత్యానగర్, సాయిరాం నగర్‌లో దీర్ఘాకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారించాలని, ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలనీ,సాయిరాం నగర్ ప్రజలకు రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయాలనీ 9/2,9/6 సర్వే నెంబర్‌లో గల ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా పై విషయాలంటిపై తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోత్తూరు మురళి,బండారు అప్పారావు,ఒమ్మి నారాయణ రావు, జగదీష్,యడ్ల దాసు,శేఖర్, కూర్మారావు,గ్యాస్ నాయుడు, బంగారయ్య ,కన్నం నాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి రోజుకు 8-10 సార్లు సైబర్ క్రైమ్ కాలర్ ట్యూన్స్



**ఢిల్లీ,డిసెంబర్21(ప్రజాక్షేత్రం):**

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. వీటిపై ఫోన్ యూజర్లకు రోజుకు 8-10 సార్లు అవేర్నెస్ కాలర్ ట్యూన్లు ప్లే చేయాలని టెలికం ఆపరేటర్లను ఆదేశించింది. తాము అందించే వివిధ కాలర్ ట్యూన్స్ను 3 నెలల పాటు ప్లే చేయాలని సూచించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. దీంతో ఇకపై మీరు ఫోన్ కాల్స్ చేసినప్పుడల్లా సైబర్ క్రైమ్ కాలర్ ట్యూన్స్ వినపడనున్నాయి.

## ఎల్కిచర్ల గ్రామ దళితులు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

- స్థానిక సర్పంచ్ ఎలక్షన్లు ఎస్సీ రిజర్వేషన్ చేయాలి

**భూత్పూర్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**



భూత్పూర్ డిసెంబర్ మండలం ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ చేయాలని స్వతంత్రం ఏర్పడిన నాటి నుండి ఇంత వరకు గ్రామానికి రిజర్వేషన్ ఇవ్వలేదు రాబోయే ఎలక్షన్‌లో అయినా రిజర్వేషన్ కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. సాను కూలంగా స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఇన్ని సంవత్సరాలు అయినా రిజర్వేషన్ రాకపోవడం చాలా బాధా కరమైన విషయం తప్ప కుండా రాబోయే ఎలక్షన్లో మీకు న్యాయం చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని దళితులు, యాదయ్య , అంజయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌గోపాల్ వర్మకు షాక్

- 15 రోజుల్లోపు వడ్డీతో సహా కట్టాలంటూ లీగల్ నోటీసులు
- డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మకు ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ షాక్ ఇచ్చింది.
- వ్యూహం సినిమాకు లీగల్ నోటీసులు జారీ చేసింది.
- ఆర్జీవీతో పాటుగా మొత్తం ఐదుగురికి ఏపీ ఫైబర్ నెట్ లీగల్ నోటీసులు పంపింది.
- వ్యూహం సినిమాకు గానూ ఏపీ ఫైబర్ నెట్ గతంలో ఒప్పందం చేసుకుంది.




ఆంధ్రప్రదేశ్,డిసెంబర్21(ప్రజా క్షేత్రం):


అయితే ఏపీ ఫైబర్ నెట్‌లో వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందారంటూ లీగల్ నోటీస్ జారీ చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని 15 రోజుల్లో వడ్డీతో సహా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఏపీ ఫైబర్ నెట్ షాక్ ఇచ్చింది. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన వ్యూహం సినిమాకు లీగల్ నోటీసులు పంపింది. ఏపీ ఫైబర్ నెట్.. వ్యూహం సినిమాకు రూ.2.15 కోట్లు ఒప్పందం చేసుకుని..1.15 కోట్లు చెల్లించారని ఫైబర్ నెట్ తెలిపింది. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా గతంలో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించింది. అయితే వ్యూహం సినిమాకు కేవలం 1863 వ్యూస్ మాత్రమే ఉన్నాయన్న ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్.. ఈ లెక్కన ఒక్కో వ్యూకు రూ.11 వేలు చొప్పున చెల్లించారని పేర్కొంది. వ్యూహం సినిమాకు వ్యూస్ లేకున్నా ఫైబర్ నెట్ నుంచి కోటీ 15 లక్షల వరకూ అనుచిత లబ్ధి పొందారని.. దీనిపై వివరణ కోరుతూ వ్యూహం సినిమాకు లీగల్ నోటీస్ ఇచ్చినట్లు ఏపీ ఫైబర్ నెట్ ఓ ప్రకటనలో తెలిపింది.మరోవైపు ఈ విషయమై ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఏపీ ఫైబర్‌నెట్ ద్వారా వ్యూహం సినిమా చూసినందుకు ఒక్కో వ్యూకు రూ.11 వేలు చెల్లించారన్న జీవీ రెడ్డి.. మొత్తం రూ.2.10 కోట్లు ఫైబర్‌నెట్ బ్యాంకు అకౌంట్ నుంచి ఆర్జీవీ ఆర్వీ సంస్థ బ్యాంకు ఖాతాలోకి వెళ్లాయని ఆరోపించారు. ఏపీ ఫైబర్‌నెట్ ఛానల్‌లో వ్యూహం సినిమాను కేవలం 1,863 మంది మాత్రమే చూశారని.. ఒప్పందం ప్రకారం ఒక్కో వ్యూకు రూ.100ల చొప్పున చెల్లించాల్సి ఉందన్నారు. కానీ ఏకంగా 11 వేల చొప్పున చెల్లించినట్లు తెలిపారు. ఆర్జీవీ ఆర్వీ సంస్థకు రూ.2 లక్షలు రావాల్సి ఉంటే.. రూ.2 కోట్లకుపైగా చెల్లించారని ఆరోపించారు. ఏపీ ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. తాజాగా వ్యూహం సినిమాకు ఏపీ ఫైబర్ నెట్ నుంచి లీగల్ నోటీసులు పంపించారు.

# వనపర్తికి స్వర్ణోత్సవ శోభ..!

- 50 ఏళ్లు పూర్తిచేసిన డిగ్రీ కళాశాలలో వేడుకకు పూనుకున్న పూర్వ విద్యార్థులు
- దేశ విదేశాల నుండి హాజరవుతున్న పూర్వ విద్యావంతులు
- ఆకస్మిక షెడ్యూల్‌తో రద్దయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక





వనపర్తి డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

రాజ వంశీయుల కాలం నుండి విద్యకు నిలయంగా వెలుగుతున్న వనపర్తికి స్వర్ణోత్సవ శోభ సంతరించుకోనుంది. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు పూనుకోవడంతో దేశ నలుమూలల్లో స్థిరపడిన విద్యావంతులు, విదేశాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు సైతం ఈ వేడుకలకు హాజరుకానుండటంతో స్వర్ణోత్సవ శోభతో అక్షర పరిమళాలు వికసించనున్నాయి. రాణి లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాలగా మొదట్లో ఇక్కడ ప్రారంభించి విద్యకు రోజురోజుకు ప్రాధాన్యత పెరుగుతుండటంతో టైపు కృష్ణయ్య తో పాటుగా అనేక పోరాటాలు కొనసాగించడంతో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య చొరవతో రాని లక్ష్మీదేవమ్మ డిగ్రీ కళాశాల ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. సువిశాలమైన ప్రాంతంలో ఏర్పాటు అయిన ఈ కళాశాలలో డిమాండ్ కు అనుగుణంగా విద్యా అవకాశాలు, అవసరాలకు తగ్గట్టుగా నూతన కోర్సులతో విరాజిల్లుతోంది. ఒక 20 నుంచి 25 ఏళ్ల క్రితం రాష్ట్రస్థాయిలో ఏ డిగ్రీ కళాశాలలో సీటు లభించినా దక్కని ఉత్సాహం వనపర్తిలో లభిస్తే అదృష్టంగా భావించేవారు. వనపర్తి లో విద్యను అభ్యసించేందుకు వనపర్తి నుంచే కాక గద్వాల, మహబూబ్నగర్, కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, మెదక్, కర్నూల్ తదితర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి విద్యను అభ్యసించేవారు. అంతేకాకుండా హైదరాబాద్ నుండి ప్రతిరోజు రాకపోకలు సాగిస్తూ వనపర్తి లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎందరో ఉన్నారు.

### ఉన్నత స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు...!

వనపర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి 50 అవుతున్నప్పటికీ ఆ క్రేజీ ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనపర్తి నుంచే కాకుండా ఇతర జిల్లాల విద్యార్థులు నేటికీ విద్యను అభ్యసిస్తున్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి రాజకీయ నాయకులుగా, న్యాయవాదులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, న్యాయమూర్తులుగా, ఐఏఎస్, ఐపీఎస్, లెక్చరర్లుగా స్థిరపడడంతో పాటుగా దేశ విదేశాల్లోనూ రాణిస్తూ వనపర్తి ఘనతను చాటి చెబుతున్నారు. ప్రస్తుతం ఈ స్వర్ణోత్సవ వేడుకలను భవిష్యత్తు తరాలకు, నేటి విద్యార్థులకు, యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఆర్గనైజర్లు 9 రకాల కమిటీలను వేసి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. ఇందుకోసం గత ఏడాది, రెండేళ్ల కాలం నుండి విస్తృతంగా చర్చలు జరుపుతూ దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను కమ్యూనికేట్ చేస్తూ ముందుకు సాగుతున్నారు. స్వర్ణోత్సవ వేడుకలను ఎలాగైనా జరిపి తీరాలనే దృఢ సంకల్పంతో మరీ ముఖ్యంగా ఆరు నెలల నుంచి కార్యక్రమాన్ని ఒక కొలిక్కి తెచ్చారు. దీంతో స్థాయి, హోదాలను మరిచి పూర్వ విద్యార్థులుగా చదివిన కళాశాలకు స్వర్ణోత్సవం చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే వనపర్తి తో అనుబంధం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యేందుకు అధికారికంగా షెడ్యూల్ ఖరారు అయినప్పటికీ అనివార్య కారణాలతో ముఖ్యమంత్రి రాక వాయిదా పడింది. అయినప్పటికీ దేశ విదేశాల నుంచి వచ్చే వారి ఉత్సాహాన్ని నిరుత్సాహ పరచకుండా కార్యక్రమాన్ని నేడు యధావిధిగా కొనసాగించేందుకు ఆర్గనైజర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

### చదివిన చోటే బోధకులు

రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 40,50 ఏళ్ల కిందట చదివిన పూర్వ విద్యార్థులు నేడు అధికారికంగా ఇదే కళాశాలలో బోధకులుగా విధులు నిర్వర్తిస్తుండడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చదివిన కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే 10 ఏళ్లు, 20 ఏళ్లు కాకుండా 50 ఏళ్ల తర్వాత తోటి చిన్ననాటి మిత్రులను కలిసే అవకాశం దక్కుతుందని వారు తెగ ఆనంద పడుతున్నారు.

# నక్కలపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజకు ముఖ్య అతిథిగా హాజరైన చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు

మొయినాబాద్, డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):

మండలంలోని నక్కలపల్లి గ్రామంలో చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకుడు రంగారాజన్ అయ్యప్ప స్వామీ మహా పడిపూజకు హాజరైయ్యారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అయ్యప్ప బలమైన యోధుడైన దేవుడుగా గౌరవించబడ్డాడు. అయ్యప్ప ధర్మం పట్ల అంకితభావంతో పూజించబడ్డాడు నైతిక మరియు నైతిక జీవన విధానం, సైనిక నైపుణ్యాలు, ధైర్యమైన మరియు సాహసోపేతమైన యోగ యుద్ధ సామర్థ్యాలు శక్తివంతంగా ఉన్నప్పటికీ దుర్వినియోగం మరియు అనైతికంగా ఉన్నవారిని నాశనం చేయడంలో సహాయపడతాడు.అయ్యప్ప స్వామి పూజా విధానం అయ్యప్ప స్వామిని ఆవాహన చేయడం మరియు మంత్రాలు, నామవేళిలు మరియు అర్చనలను పఠించడం ద్వారా జరుగుతుంది. శ్లోకాలు పఠిస్తూ, దీపాలు వెలిగించి నెయ్యిని స్వామికి సమర్పించి పడి



పూజ చేయడం ద్వారా పూజ నెరవేరుతుంది. మహా భారతంలోని చారిత్రాత్మక కురుక్షేత్ర యుద్ధం పద్దెనిమిది రోజుల పాటు కొనసాగింది మరియు దానికి పద్దెనిమిది అక్షౌహిణి సైన్యాలు ఉన్నాయి. మహాభారతంలో పద్దెనిమిది పర్వాలు ఉన్నాయి. భగవద్గీత మరియు వేదాలలో పద్దెనిమిది అధ్యాయాలు ఉన్నాయి. శబరి మాల ఆలయం చుట్టూ పద్దెనిమిది కొండలు మరియు పద్దెనిమిది మెట్లు ఉన్నాయి అని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో బస్వాపురం అంజయ్య గౌడ్ (సీనియర్ మండల బిఆర్ఎస్ నాయకులు) ,గ్రామ ప్రజలు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులకు చిక్కిన నక్క

- కలెక్టరేట్ సమీపంలో అటుగా వెళుతున్న వ్యక్తికి కనిపించిన నక్క
- సరైన ఆహారం దొరకక అనారోగ్యానికి గురైనట్లు ఫారెస్ట్ అధికారి వెల్లడి



వనపర్తి డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తూ కంటబడిన కళేబరాలను, జంతువులను వేటాడి తినే అడవి నక్క ఫారెస్ట్ అధికారులకు చిక్కింది. శనివారం కలెక్టరేట్ కు వెళుతున్న డి. మాణిక్య రెడ్డి అనే వ్యక్తి కలెక్టరేట్ ముందు నక్కను చూశారు. కలెక్టరేట్లో తాను తన వ్యక్తిగత పని ముగించుకొని తిరిగి వెళుతుండగా నక్క అక్కడే ఒకే చోట ఉండడాన్ని గుర్తించి వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయకుమార్ తన సిబ్బందితో కలెక్టరేట్ సమీపానికి చేరుకొని నక్కను వలవేసి బంధించి పట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా నక్కకు సరైన ఆహారం దొరకనందున బలహీనంగా మారి అనారోగ్యానికి గురైందని, అందుకే ఎటు కదలలేక ఒకే చోట నిలుచుందని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తెలిపారు. బంధించిన నక్కకు వైద్యం, ఆహారం అందించి కోలుకున్న తర్వాత తిరిగి అడవిలో వదిలిపెడతామని తెలిపారు. సమాచారం తెలిపిన డి. మాణిక్యం రెడ్డిని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అభినందించారు.

## బాక్సింగ్‌లో అర్హత లేని వారిని ఆడనివ్వకండి

- క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ సోనీ బాలదేవికి విజ్ఞప్తి
- తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనంత ప్రతాపరెడ్డి



వనపర్తి డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

బాక్సింగ్ క్రీడలో అర్హత లేని వారు ఆడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలంటే తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ సోనీ బాల దేవికి బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత ప్రతాపరెడ్డి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో సోనీ బాలాదేవి ని కలిసి సీఎం కప్ బాక్సింగ్ పోటీల గురించి చర్చించారు. అలాగే కొన్ని జిల్లాలలో కొంద రు వ్యక్తులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసి అర్హత లేకపోయినప్పటికీ క్రీడల్లో చేర్పించి ఆడిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

## మన్మర్రి పాఠశాలలో తెలంగాణ ఆహార మహోత్సవం



శంకర్ పల్లి డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం శనివారం షాబాద్ మండల ప్రాథమిక పాఠశాల మన్మరిలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి దగ్గర తయారు చేసుకొని తెచ్చిన వివిధ రకాల పిండి పదార్థాల, మాంసకృతుల, పీచు పదార్థాల, విటమిన్ల పోషక విలువలు గల ఆహార పదార్థాలు, కూరగాయలు ఆకుకూరలు, పండ్లు, పాలు, పెరుగు తదితర తినుబండారాలను పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అందించాలని, అందులో ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు, పిండి పదార్థాలు, మాంసకృతులు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగాలంటే ప్రతి రోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు, పెరుగు, మాంసకుతులకు సంబంధించిన ఆహార పదార్థాలను పెట్టాలని, వీదుల్లో దొరికే లేస్, కుర్కురే, మాగీ, నూడుల్స్, మంచూరియా, ఫిజ్జా, బర్గర్ తదితర జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలు ఆహారాన్ని తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో గాని, డెటాల్ తో గాని కడుకోవాలని కోరారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కి గురి కాకుండా వంట చేసేటప్పుడు ఇంటిదగ్గర గాని, పాఠశాలల్లో గాని వంట పాత్రలు శుభ్రంగా కడగాలని, అదే విధంగా కూరగాయలు మంచి నీటితో శుభ్రం చేయాలని, వండిన ఆహారంపై సరిపడా మూతలు పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు శంకర్, రవి, మల్లేష్, యాదయ్య, నరసింహులు, మమత, వెంకటేశ్వరి, యాదమ్మ, నాజియా, నూరిన్ పాల్గొన్నారు.

### సర్కిల్ 20 పరిధిలో అక్రమ నిర్మాణాలను

## సీజ్ చేసిన అధికారులు



**శేరిలింగంపల్లి డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**

శేరిలింగంపల్లి సర్కిల్–20 పరిధిలోని ఆక్రమ నిర్మాణాలపై అధికారు లు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏకంగా సీజ్ మంత్రం పాటిస్తున్నారు. శనివారం కొండా పూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్నగర్లో పోలీసు బందోబస్త్ నడుమ ఏకం గా 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే గత శనివారం 6 భవనాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా గుర్తించి సమస్యలు తలెత్తకుండా నోటీసులు జారీ చేసి సీజ్ చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. అను మతులు లేకుండా భవన నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని ఆయన హెచ్చరించారు. అనుమతులు ఉన్నంత వరకు నిర్మాణా లు చేయాలని, అదనపు అంతస్తులు చేపట్టిన ఇదే తంతు కొనసా గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీ సర్ జీషన్, చైన్మెన్ ఐలయ్య, నెట్ ఇంజనీర్స్ మధుకర్ రెడ్డి, మిత్ర, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్ పల్లి డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణ పరిధి 2,15 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపా ట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ నెలాఖరులోగా ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయ నుందన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డైరెక్టర్ రాంగోపాల్ వర్మకు మరో షాక్..



**అమరావతి, డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మకు ఆంధ్రప్రదేశ్ సర్కార్ మరో ఝలక్ ఇచ్చింది. వ్యూహం సినిమాకు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నుంచి నిధులు పొందటంపై నోటీసులు పింపింది ఏపీ ఫైబర్ నెట్ కార్పోరేషన్. వ్యూహం సినిమాకు వ్యూస్ లేకున్నా ఫైబర్ నెట్ నుంచి రూ. 1.15 కోట్ల రూపాయలు అనుచితంగా లబ్ధి పొందారని.. ఇదే అంశంపై రామ్ గోపాల్ వర్మకు లీగల్ నోటీసులు పంపింది రాష్ట్ర ప్రభుత్వం. ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్ నెట్ ఎండీతో పాటు మరో ఐదుగురికి నోటీసులు పంపారు. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల లోపు వడ్డీతో సహా ఆ మొత్తాన్ని కట్టాలని ఆదేశించారు.

### తోటి మిత్రుని కుటుంబానికి

## ఆర్థిక సహాయం అందజేత

**చండూర్,డిసెంబర్ 20(ప్రజాక్షేత్రం):**



మునుగోడు నియోజక వర్గం, చండూరు మండ ల పరిదిలోని ఇడికూడ గ్రామానికి చెందిన ఏరు కొండ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమార్తె లే కావటంతో గ్రామానికి చెందిన యువకులు, బోర్ వెల్ డీల్లర్స్ కమ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు తలాకొంత నగదు జమచేయగా పోగైన 63 వేల రూపాయల ను శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తు లో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి స్వామి, పులిజాలా రవీందర్, నాంపల్లి పరమేష్, కడారి నర్సింహా, జెట్టి వెంకన్న, నల్ల లింగయ్య ఎరుకొండ శేఖర్, పంతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

- బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి
- సంగారెడ్డి ర్యాలీలో పాల్గొన్న కొండాపూర్ కాంగ్రెస్ నేతలు



**కొండాపూర్,డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

రాహుల్ గాంధీ పిలుపు మేరకు సంగారెడ్డిలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన ర్యాలీలో కొండాపూర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాధులు ఖండించాలని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కి ఉన్న



అవగాహనను వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారని అన్నారు.దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలన్నారు .ఈ మతోన్మాద చర్యను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుందనడం సిగ్గు చేటన్నారు. అలా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతాళిగా మాట్లాడటం తగదన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారం లోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చేటన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గొల్లపల్లి మాజీ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ మండల యువజన అధ్యక్షులు సునీల్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి

**వలిగొండ,డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో కోకో పోటీలో ద్వితీయ బహుమతి పొందినట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాహి సున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందినందుకు అభినందలు తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ

**పెద్దేముల్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**



పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి.. జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు.భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అద్వితీయమైన గణిత నిపుణుడు శ్రీనివాస రామానుజన్ అని ఆయన కొనియాడారు. ఈ క్రమంలో పాఠశాల జిహెచ్ఎం సునీత మాట్లాడుతూ.. గణిత శాస్త్రంలో విద్యార్థులు ప్రతిభను పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎన్నో రకాల ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. కాగా ఏకాగ్రతను పెంచుకోవడంలో గణితం ఎంతో సహాయపడుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎంఈఓ నర్సింగ్ రావుకు, పాఠశాలలో విద్యార్థులకు గణిత పాఠాలు బోధిస్తున్న గణిత ఉపాధ్యాయులు శ్రీధర్ మరియు రాధా లకు చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామానుజన్ జయంతిని పురస్కరించుకొని, విద్యార్థిని, విద్యార్థులకు పలు రకాల ఆటలను, గణిత శాస్త్రం అనే అంశం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి నర్సింగ్ రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం సునీత, ప్రముఖ కవి, ఆంగ్ల ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, నజీర్, అనిత, శిరీష, జయశ్రీ, అప్పలనాయుడు, ప్రతిభ, సావిత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో ప్రజలకు, వ్యాపారస్తులకు సెల్ ఫోన్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**మోమిన్ పేట డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం):**



అంగడి పాత బస్టాండు వద్ద మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది.....అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ అంగడి లో కూరగాయలు కొనే సమయంలో, కూరగాయలు అమ్మే సమయంలో సెల్ ఫోన్లు దొంగతనం జరుగుతుంటాయి సెల్ ఫోన్లు ఎప్పుడైనా షర్ట్ జేబులో పైకి కని పించేటట్లుగా పెట్టుకోరాదు చిల్లర డబ్బులే పెట్టుకోవాలి. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించినారు. ఒకవేళ మీరు గాని మీ బంధువులు వ్యాపారస్తులు గాని సైబర్ నేరాలలో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఎవరైనా బైక్ కొనాలి అనుకున్నా? కారు కొనాలి అనుకున్నా ఫోను లో చూసి కొనవద్దు. మెకానికల్ షాప్ కి వెళ్లి వాహనాలను కొనుగోలు చేయాలి. అంతేకానీ ఆన్లైన్లో కార్లు బైకులు కొంటే మోసాలకు గురి అవుతారు. ఎవరైనా వచ్చి అపరిచిత వ్యక్తులు o923230 268518 ఈ సిరీస్ నా ఫోన్ నెంబర్ నుండి వాట్సప్ కాల్ పోలీస్ డిపి కాల్స్ వస్తే ఫోన్ మాట్లాడవద్దని సూచించినారు మరియు అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయవద్దు అని సూచించినారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వ్యాపారస్తుల వద్దకు వచ్చి మా బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని మా వద్ద ఆన్లైన్లో డబ్బులు ఉన్నాయని మాకు నగదు ఇవ్వమని మోస పూరిత మాటలు చెప్పి, ఫోన్ పే ద్వారా డబ్బులు వేసినట్లుగా చూయించి నగదు డబ్బు తీసుకొని పోరారు అయితారు మీ ఫోన్లలో డబ్బులు జమ కావు. అందువల్ల ఇలాంటి మోసాలు నమ్మి మీరు మోసపోవద్దు అని సూచించినారు. మరియు మేకల వ్యాపారుల వద్దకు మేకలు కొనుగోలు చేస్తామని బేరం ఆడి మేకల వ్యాపారులకు ఫోన్ పేలోలో డబ్బులు వేసినట్లుగా చూయించి మేకలను తీసుకెళ్తారు, ఆ తరువాత సంబంధిత మేకల్ వ్యాపారుల వద్ద డబ్బులు జమ కావు. ఇలాంటి మోసాలు అంగడిలో చాలా జరుగు తున్నాయి. కావున వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి అన్ని సూచించినారు. ఈ కార్యక్రమంలో శిక్షణా మహిళా ఎస్సై శ్రీమతి మీనాక్షి గారు, మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ దత్తాత్రి, కానిస్టేబుల్స్ శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేందుకు తల్లిదండ్రుల కృషి తప్పనిసరి..

- ఎంఈఓ నర్సింగ్ రావు



**పెద్దేముల్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేందుకు తల్లిదండ్రుల యొక్క కృషి ప్రధానం అని మండల విద్యాధికారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బుద్ధారం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రతి మూడో శనివారం పాఠశాలలో జరిగే పేరెంట్స్ సమావేశానికి హాజరవ్వాలని ఆయన సూచించారు. ప్రతి తల్లిదండ్రి విద్యార్థులు యొక్క సామర్థ్యాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూసుకోవాల్సిన బాధ్యత మొదటగా తల్లిదండ్రుల మీదనే ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా పిల్లలకు బయట ఫుడ్ కాకుండా, ఇంట్లో తయారుచేసిన సాధారణ భోజనాన్ని అందించాలని తల్లిదండ్రులను ఆదేశించారు. తద్వారా పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు నిత్యం ఇంట్లో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించే విధంగా కృషి చేయాలని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో ఈ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు పలు రకాల ఇంటి వంటలను తయారు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చారు. కాగా వారు తెచ్చిన సాధారణ ఇంటి వంటలను విద్యాధికారి మరియు ఉపాధ్యాయులు పరిశీలించి, నిత్యం పిల్లలకు ఇలాంటి సాధారణ వంటకాలను తయారు చేసేందుకు పిల్లలకు కూడా శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంటుందని పేర్కొన్నారు. చివరగా ఇంట్లో తయారుచేసిన వంటకాలు చాలా రుచికరంగా ఉన్నాయని ఎంఈఓ నర్సింగ్ రావు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ డీలర్ సంఘం ఏర్పాటు

- పేద ప్రజలకు ప్రతినెల చౌక ధరలకే సరుకులు అందజేయాలి.. ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్.
- సంఘం అధ్యక్షునిగా కే. అంజిలప్ప నియామకం




**పెద్దేముల్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల నూతన రేషన్ డీలర్ల సంఘాన్ని శనివారం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షునిగా కే అంజిలప్ప, ఉపాధ్యక్షునిగా రాచయ్య నియమితులయ్యారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రతి నెల పేద ప్రజలకు చౌక ధరలకే రేషన్ షాప్ లో సరుకులను రేషన్ బియ్యం అందజేయాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం విక్రయించిన ఎడల సంబంధిత వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులను శాలువా, పూల దండలతో సన్మానించారు. సంగం అధ్యక్షుడు అంజిలప్ప, ఉపాధ్యక్షుడు రాచయ,సలహాదారు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి, పి శ్రీనివాస్, చిప్పే నందు ఎన్నికయ్యారు.

## జగ్గారెడ్డి రాకుంటే సచ్చిపోతా..

- కరెంట్ స్తంభం ఎక్కిన వ్యక్తి..



సంగారెడ్డి డిసెంబర్ 21(ప్రజాక్షేత్ర):

జగ్గారెడ్డి రావాలి లేకుంటే స్తంభం నుంచి కిందకు దూకి చచ్చిపోతాను అంటూ ఓ వ్యక్తి 33/11 కేవీ విద్యుత్ స్తంభం ఎక్కి హల్చల్ చేశాడు. సంగారెడ్డిలోని రాజంపేటకు చెందిన చంద్రమౌళి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు గల విద్యుత్ స్తంభాన్ని ఎక్కాడు. జగ్గారెడ్డి వచ్చి తనతో మాట్లాడితేనే తాను కిందకు దిగుతానని లేదంటే స్తంభం నుంచి దూకి చనిపోతానని ఓ కాగితాన్ని కిందికి రాసి వదిలాడు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు చంద్రమౌళిని సముదాయించినా వినకుండా స్తంభం నుండి కిందకు దిగడం లేదు. జగ్గారెడ్డి వస్తారో లేదో చూడాలి మరి.

## నిలకడగా శ్రీతేజ్ ఆరోగ్యం: కిమ్స్ వైద్యులు



హైదరాబాద్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆస్పత్రి బులిటెన్ విడుదల చేసింది. వెంటిలేటర్ సాయం లేకుండానే శ్రీతేజ్ శ్వాస తీసుకుంటున్నట్లు పేర్కొంది. బాలుడికి అప్పుడప్పుడు జ్వరం వస్తోందని.. నిన్నటితో పోల్చితే ఇవాళ శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడినట్లు కిమ్స్ వైద్యులు బులిటెన్‌లో వెల్లడించారు.


## సత్యసాయి జిల్లాలో..
## తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం



అమరావతి ప్రజాక్షేత్రం

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గుడిబండ, అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం



నాగర్‌కర్నూల్,ప్రజాక్షేత్రం

నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి (80) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి తీసువెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి

అమరావతి,ప్రజాక్షేత్రం

ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి నియమితులు అయ్యారు. ఆయనను నియమించినట్లు విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా ప్రొఫెసర్ మధుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఉన్నత విద్యామండలికి ఛైర్మన్‌గా నియమించింది.

## - ఈ ప్రిన్సిపల్ మాకు వద్దు
## - గురుకుల విద్యార్థుల ధర్నా
## - అదనపు కలెక్టర్ హామీతో ధర్నా విరమణ




జోగిపేట డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):

ప్రిన్సిపల్ మాకు వద్దంటే వద్దు అంటూ అందోల్ గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం ఉదయం పాఠశాల మెయిన్ గేటు ముందు ధర్నాకు దిగారు. ప్రిన్సిపల్ సద్గుణ మేరీ గ్రేస్ పై విద్యార్థులు పలు ఆరోపణలు చేశారు. ఆమె సొంత కారును కడిగించుకోవడం, ఆమె పర్సనల్ రూమ్ శుభ్రం చేయించుకోవడం, ఆమె తిన్న ప్లేటు కడిగించుకోవడం, అకారణంగా తిట్టడం వంటి ఆరోపణలతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఆకారణంగా పిడిని, ఇతర కాంట్రాక్టు లెక్చరర్ లపై వేటు వేస్తున్నారని, దీంతో మాకు సిలబస్ ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. ధర్నా వద్దకు సీఐ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది అక్కడికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఆర్డిఓ పాండు, తహశీల్దార్ విష్ణు సాగర్, ఉపా తహశీల్దార్ మధుకర్ రెడ్డిలు విద్యార్థుల వద్దకు వచ్చి వారు చెప్పిన విషయాలను విని సముదాయించే ప్రయత్నం చేశారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య విద్యార్థుల ధర్నా వద్దకు వచ్చి వారికి మద్దతు పలికారు. ప్రిన్సిపాల్ వైఖరిపై జిల్లా అధికారులకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాలు విరమించి లోనికి వెళ్లారు. విద్యార్థుల ధర్నాలు ఉన్నతాధి కారుల దృష్టికి వెళ్లడంతో జిల్లా అదరపు కలెక్టర్ చంద్రశేఖర్ పాఠశాల కు వచ్చారు. విద్యార్థులు, ప్రిన్సిపల్ తో వేరువేరుగా మాట్లాడారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీని ఇచ్చారు.

# కేటీఆర్ పై కేసు అక్రమం

- కేటీఆర్‌పై అక్రమ కేసులను ప్రజలు ఆమోదించరు
- కేటీఆర్ పై కేసు
- అసెంబ్లీలో రచ్చ రచ్చ.
- చేవెళ్ల బిఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్



చేవెళ్ల డిసెంబర్ 21 (ప్రజాక్షేత్రం)

కేటీఆర్ పై అక్రమ కేసులు సరికాదని చేవెళ్ల టిఆర్ఎస్ యువ నాయకులు పృధ్వీరాజ్. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని వాళ్ళు ఈ సందర్భంలో మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కేటీఆర్ పైన ఏసీబీ కేసు పై చర్చ కోసం బీఆర్ఎస్ పట్టు బట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీష్ డిమాండ్ చేసారు. దీనికి కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో రెండు వైపులా వాగ్వాదం చోటు చేసుకుంది. స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు ప్రయత్నించగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే పేపర్లు విసరటం తో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య రచ్చ చోటు చేసుకుంది. కేటీఆర్ పైన నమోదైన కేసు పై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టు బట్టారు. స్పీకర్ అందుకు నిరాక రించారు. స్పీకర్ పోడియం వైపు కోరుట్ల ఎమ్మెల్యే పేపర్లు విసిరేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సైతం పేపర్ బంచ్ ను విసరటంతో వివాదం చోటు చేసుకుంది. హరీష్ స్పీకర్ పోడియం పైకి ఎక్కే ప్రయత్నం చేసారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెడ్ ఫోన్ ను విసిరేసేందుకు ప్రయత్నం చేసారు. అదే సమయంలో కాగితాలను విసిరేసారు. దీంతో, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేల వైపు దూసుకొచ్చారు. రెండు వైపుల నుంచి రచ్చ మొదలు కావటంతో స్పీకర్ సభను వాయిదా వేసారు. ఈ ఉదయం సభ ప్రారంభమైన తరువాత ఈ ఫార్ములా కార్ రేసింగ్‌పై చర్చ కోసం బీఆర్ఎస్ నేతలు వాయిదా తీర్మానం ఇచ్చారు. సభలో తమకు కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. స్పీకర్ పోడియం వైపు బీఆర్ఎస్ సభ్యులు దూసుకెళ్లే సమయంలో వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళిత స్పీకర్‌ను అవమానించేలా సభలో వ్యవహరించారని .. క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసారు. అక్రమ కేసులు పెట్టి ఎవరిపై మీ దాడులు అని బిఆర్ఎస్ చేవెళ్ల నాయకులు పృథ్వీరాజ్.

# రైతులపై మొసలి కన్నీళ్లు ఆపాలి

- నిజంగానే వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పాయల శంకర్

హైదరాబాద్,ప్రజాక్షేత్రం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అంటే ఏమనుకుంటున్నావ్ కేటీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గురించి మాట్లాడితే ఏమైందో తెలుసు కదా? అని వార్నింగ్ ఇచ్చారు. రైతు భరోసా చర్చలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కో-ఆపరేటివ్ బ్యాంకులలో 65 నుంచి 70శాతం రుణమాఫి కాలేదన్నారు. రెండు లక్షల రుణమాఫి ఎప్పటి వరకు పూర్తి చేస్తుందీ స్పష్టం చేయాలన్నారు. రైతుల కాంగ్రెస్ పార్టీని నమ్మారు కాబట్టి అధికారం కట్టబెట్టారన్నారు. పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వనంటే బాధేస్తుందన్నారు. 25 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులు ఎక్కువగా ఉండరని తెలిపారు. నాయకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయన్నారు. చివరకు బీజేపీ వాళ్లు కూడా మాట్లాడుతున్నారని కేటీఆర్ అంటున్నారు. ఉమ్మడి పది జిల్లాలను పాలించిన మీకే అంత ఉంటే 750 జిల్లాలను పాలిస్తున్న మాకెంత ఉండాలి అని ప్రశ్నించారు. సభలో చిన్నచూపు చూసి మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు 2014కంటే ముందు ఈ రాష్ట్రంలో వ్యవసాయం, రైతులు లేనట్లుందన్నారు. భూమి శిస్తు మీదనే ఆధారపడి ఆ నాడు పాలన సాగేదన్నారు. రైతులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తాము చేసినం అంటే తాము చేసినమని చెప్పుకుంటున్నాయని తెలిపారు. రైతులకు కేంద్రం ఇచ్చిన సహాయాన్ని గత ప్రభుత్వం చెప్పలేదని అన్నారు. తెలంగాణలో కోటి ఇరువై లక్షల పత్తి కేంద్రం కొనుగోలు చేయకపోతే వేలాది మంది రైతులు ఇబ్బంది పడేవారన్నారు. రూ.8 లక్షల 50వేల సోయాబిన్ ను కేంద్రమే కొంటుందని తెలిపారు. జనవరిలో రైతు భరోసా ఇస్తామనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఉంది సంతోషం అన్నారు. హోటల్ లో టిఫిన్ చేస్తే టిప్పు ఇస్తాం.. రైతు పండించిన టమాటా కిలో పదిహేను అంటే పదికి ఇవ్వమని అడుగుతున్నామన్నారు. రైతులను అవమానిస్తున్నామన్నారు. రైతు బిడ్డలకు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రిలో రైతులకు 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఆరోగ్య శ్రీ అంటే కార్పోరేట్ ఆసుపత్రులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేయండి అన్నారు. వర్షాకాలం లో పొలాలకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేసేందుకు వచ్చే బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని తెలిపారు. పది లక్షలతో రైతులు ఇళ్లు కట్టు కుంటామంటే బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చే అవకాశం లేకుండా చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగాన్నీ అనుసంధానం చేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వానికీ భారం తగ్గుతుం దన్నారు. పాతతరం విత్తనాల చట్టాన్ని మార్చాలన్నారు. నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేసిన వాళ్లు కనీసం 90రోజులు జైలు నుండి బయటకు రావద్దని తెలిపారు. ప్రపంచంతో రైతు పోటీ పడేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎన్ని సబ్సిడీలు, రుణమాఫీలు ఇచ్చిన రైతులు బాగపడ్డారు అన్నారు. సభా సమయాన్ని వృథా చెస్తున్నారు తప్పైతే సలహాలు, సూచనలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు వ్యవసాయ పని ముట్లు అవసరం అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల కింద ట్రాక్టర్లను బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకుందన్నారు. వ్యవసాయానికి అనుబంధమైన పరిశ్రమలపైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.

## విశాఖలో బాలికల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

అమరావతి,ప్రజాక్షేత్రం

ఒడిస్సా నుంచి అక్రమంగా బాలికలను రవాణా చేస్తున్న 11 మందిని విశాఖరైల్వే పోలీసులు కాపాడారు. శని వారం ఉదయం కిరండో నుంచి విశాఖకు వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇద్దరు మేజర్లు సహా 11 మంది బాలికలను అనుమానస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.



రవిఅనే నిందితుడు నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికలను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దర్యాప్తులో బాలికలను ఒడిస్సాలోని నవరంగ్‌పూర్ ప్రాంతానికి చెందిన చిన్నారులుగా గుర్తించారు. పూర్తి స్థాయి దర్యాప్తు కోసం విశాఖ రైల్వే పోలీసులు కేసును ఒడిస్సా పోలీసులకు అప్పగించారు.